
కురిచేడు: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు


దర్శి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు


దొనకొండ: జెండా వందనం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఘనంగా నా భూమి.. నా దేశం

యర్రగొండపాలెం: ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా సోమవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నా భూమి.. నా దేశం కార్యక్రమాన్ని చేపట్టారు. ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమరవీరులను స్మరించుకోవటానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎస్టీ, ఎస్సీ విభాగాల నాయకులు రాములు నాయక్, ఎలిసెల కోటేశ్వరరావు, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజ, ఏసీ ఒంగోలు సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

దర్శి: పాతకమూరు గ్రామ పంచాయతీలో శిలాఫలకం జాతికి అంకితం చేశారు. ఎంపీడీఓ కె. కుసుమకుమారి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, సర్పంచ్ బి. వెంకయ్య, కార్యదర్శి, ఏపీఓ ఏ. కళ్యాణి, హెచ్‌ఎం టీపీ నాగేశ్వరరావు, ఎఫ్ఏ రావులపల్లి శ్రీనుపాల్గొన్నారు.

కురిచేడు: పడమర కాశీపురం గ్రామంలో సోమవారం జెండాను ఎంపీడీఓ వసంతరావు నాయక్ ఆవిష్కరించారు. ఏపీఎం ఎం. నాగప్రసాదు, సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎ.స సావిత్రి ఆధ్వర్యంలో ఫ్లాగ్ సెల్ఫీ ఫొటోలను అప్‌లోడ్ చేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఎన్‌వీ రమణ, అధ్యాపకులు కె. ప్రభుదాస్, రమణరావు పాల్గొన్నారు.

దొనకొండ: రిలయన్స్ ఫౌండేషన్, ఎఫర్ట్స్, ఎన్‌ఆర్‌జీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషా మురళి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి, ఎంపీడీఓ వి. వసంతరావునాయక్, ఎంఈఓ ఎస్.సాంబశివ రావు, ఏపీఓ దేవయ్య, ఎఫర్ట్ టీమ్ జెస్సీగ్లోరి, నాసరమ్మ, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ చెరువులో నా భూమి–నా దేశం

బేస్తవారిపేట: మండలంలోని కొత్తపేట జెడ్పీ హైస్కూల్ ఆవరణలో నా భూమి- నాదేశం, నేల తల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకులు చెన్నకేశవరెడ్డి, ఎపీఓ గురువరకుమార్, సర్పంచ్ తాళ్ల అరుణ, ఎంపీటీసీ బండి నాగరత్నమ్మ, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబ సభ్యులకు సన్మానం

కంభం: మండలంలోని తురిమెళ్ళ, యర్రబాలెం, నర్సిరెడ్డిపల్లి, కంభం, హజరత్‌గూడెం పంచాయతీలో సోమవారం నా భూమి - నాదేశం కార్యక్రమం నిర్వహించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, ఈఓపీఆర్డీ విజయలక్ష్మి, ఏపీఓ ఏడుకొండలు, సర్పంచులు పల్నాటి బోడయ్య, మహబూబ్ పీరా, పిడతల సునీత, సుభద్ర, మద్దు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని నాగంపల్లి, వింజవర్తిపాడు, చినారికట్ల గ్రామాల్లో నా భూమి–నాదేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చినారికట్లలో ఎంపీడీఓ శ్రీనివాసమూర్తితో కలిసి ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ మొక్కలు నాటారు. మట్టిపై ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్‌లు చినవెంకటరెడ్డి, జి.అనురాధ, ఎంపీటీసీలు కొండ్రు వెంకటేశ్వర్లు, ఉడుముల ధనలక్ష్మి బంగారురెడ్డి, ఏపీఓ బుల్లెన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చినారికట్లలో మొక్క నాటుతున్న ఎంపీపీ


తురిమెళ్లలో అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న అధికారులు


వై. పాలెంలో మట్టితో ప్రమాణం చేస్తున్న నాయకులు, అధికారులు


దర్శి: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సావిత్రి

ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి సత్కారం


పూలమాల వేసి ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నాయకులు

పొదిలి రూరల్: నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పొదిలి వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా జాకీర్, తుమ్మగుంట నాయకులు అంబవరపు నారాయణరెడ్డి, కార్యకర్తలున్నారు.











సమయ పాలన పాటించని సిబ్బంది

కొమరోలు: స్థానిక వెలుగు కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. వెలుగు కార్యాలయానికి ఉదయం 10 గంటలకు రావాల్సిన సిబ్బంది 11 గంటలు దాటినప్పటికీ ఎవరూ అందుబాటులో లేరు. కానీ వెలుగు కార్యాలయం మాత్రం తెరచిపెట్టి ఉండగా అందులో సంబంధిత ఏపీఎం సీసీలు అందుబాటులో లేరు. 11 గంటల సమయంలో కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో వెలుగు కార్యాలయానికి పనిపై వచ్చిన మహిళలు కొద్దిసేపు వేచి చూసి వెనుతిరిగారు. ఓ సీసీ మాత్రం స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొడుకుని కడతేర్చిన తండ్రి

- మద్యానికి బానిసై డబ్బుల కోసం తండ్రిని హింసిస్తున్న కొడుకు
- కుమారుడి వేధింపులు భరించలేక గొడ్డలితో నరికి చంపిన తండ్రి


హత్యకు గురైన సుబ్బారావు


మృతదేహం వద్ద వివరాలు సేకరిస్తున్న సీఐ, ఎస్‌ఐ

ముండ్లమూరు: మద్యానికి బానిసై డబ్బుల కోసం హింసిస్తున్న కొడుకుని వేధింపులు భరించలేక ఓ తండ్రి గొడ్డలితో నరికి చంపాడు. ఈ ఘటన ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం పోలవరంలో సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు పోలవరం గ్రామానికి చెందిన కుంచాల సుబ్బారావు (36) మద్యానికి బానిసై పనీపాట లేకుండా జులాయిగా తిరుగుతూ దొరికినకాడికి అప్పులు చేశాడు. మద్యానికి బానిసైన సుబ్బారావుపై అద్దంకి, ముండ్లమూరు పోలీస్ స్టేషన్‌లలో పలు కేసులు నమోదయ్యాయి. మద్యానికి డబ్బులు కావాలని తరచూ తండ్రిని వేధిస్తుండేవాడు. తన దగ్గర లేవని చెప్తే ఇంట్లో నుంచి వెళ్లిపొమ్మని కొట్టి, బెదిరించే వాడు. అప్పులు తీర్చేందుకు డబ్బులు కావాలని తరచూ తండ్రితో గొడవ పడుతుండే వాడు. చేసిన అప్పులు తీర్చేందుకు ఆదివారం ఇంటి స్థలాన్ని కుదువ పెట్టే ప్రయత్నం చేస్తుండగా తండ్రి మందలించాడు. కుదువ పెట్టే క్రమంలో ఇంటి స్థలాన్ని కొలత కొలుస్తుండగా తండ్రి వెంకటేశ్వర్లు అడ్డుకునే ప్రయత్నం చేయగా అడ్డుపడితే చంపుతానని బెదిరించాడు. పిల్లలకు ఆధారంగా ఉన్న ఇంటి స్థలాన్ని కూడా అమ్మితే పిల్లలు వీధిన పడతారని నచ్చ చెప్పినా వినలేదు. గ్రామంలో కొలుపుల సందర్భంగా సోమవారం కూడా అదే తరహాలో రోజూ లాగే మద్యం తాగి ఇంటికి వచ్చిన సుబ్బారావు తండ్రితో గొడవపడి బెదిరించాడు. అతని వేధింపులు భరించలేక విసిగిపోయిన తండ్రి వెంకటేశ్వర్లు ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. కొద్దిసేపటికి మద్యం మత్తులో సుబ్బారావు నిద్రపోయాడు. ఇదే అదనుగా భావించిన తండ్రి వెంకటేశ్వర్లు ఒక్కసారిగా గొడ్డలితో సుబ్బారావుపై దాడి చేశాడు. ఈ దాడిలో సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య వెంకటలక్ష్మి, పదో తరగతి చదువుతున్న కుమారి, ఎనిమిదో తరగతి చదువుతున్న నిహారిక ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుబ్బారావుకి 13 ఏళ్ల క్రితం పల్నాడు జిల్లా నూజెళ్ల మండలం రెడ్డిపాలెంకు చెందిన వెంకటలక్ష్మితో వివాహమైంది. మొదటి నుంచి సుబ్బారావు అల్లరి చిల్లరిగా తిరుతూ ఏదో ఒక గొడవలకు పోతుండేవాడు. గ్రామంలో హత్య సమాచారం తెలుసుకున్న దర్శి సీఐ రామకోటయ్య, ఎస్‌ఐ యూవీ కృష్ణయ్య సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

సీఎం జగన్‌కు డీఆర్‌డీఏ ఉద్యోగుల కృతజ్ఞతలు


ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న డీఆర్‌డీఏ ఉద్యోగులు

మార్కాపురం రూరల్: రాష్ట్రంలో పనిచేస్తున్న డీఆర్‌డీఏ ఉద్యోగులకు 23 శాతం వేతనం పెంచడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సోమవారం కలిసి ఘనంగా సన్మానించారు. డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఏపీఎంలు రమేష్‌బాబు, పిచ్చయ్య, నాగభూషణం, సీసీలు పాల్గొన్నారు.

ఘనంగా బూచేపల్లి జయంతి


కేక్ కట్ చేస్తున్న నాయకులు

దర్శి: స్థానిక గడియార స్తంభం సెంటర్లో దివంగత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్, ప్రముఖ హోమియో వైద్యులు బాషా మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రజలంతా అభిమానించిన వ్యక్తి బూచేపల్లి సుబ్బారెడ్డి అన్నారు. అన్నదాతగా పేదలకు సేవలందించటంలో వారి కుటుంబం జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఉంటుందన్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొంది రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడచిన మహనీయుడని కొనియాడారు. సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు చింతలపూడి శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, రమణారెడ్డి, వెంకట రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొనాలి

బేస్తవారిపేట: స్థానిక మాజీ సైనికుల కార్యాలయంలో స్వాతంత్య్ర దిన కార్యక్రమం మంగళవారం ఉదయం 8 గంటలకు నిర్వహిస్తారు. ఈమేరకు మాజీ సైనికుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి తెలిపారు. మాజీ సైనికులు, సైనిక వితంతువులు, సైనికులు, వారి కుటుంబాలు పాల్గొనాలని కోరారు.

జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

మార్కాపురం: ఆగస్టు 15వ తేదీ పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. వాగ్దేవీ జూనియర్ కాలేజీ నుంచి తేరు బజారు, అమ్మవారి శాల, కంభం బస్టాండ్, పాత బస్టాండు, కళాశాల రోడ్డు మీదుగా ఈ ర్యాలీ జరిగింది. కాలేజీ చైర్మన్ గొలమారి శివారెడ్డి, ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఏబీవీపీ నాయకులు పవన్, రాజశేఖర్, అంకిరెడ్డి, శ్రీకాంత్, నారాయణ, వెంకటేష్, రామానాయుడు పాల్గొన్నారు.

కంభం: స్థానిక వాసవీ జూనియర్ కళాశాల, యస్‌వీకేపీ డిగ్రీ కళాశాల విద్యార్థులు 300 అడుగుల జాతీయా జెండాతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి కాలేజీ రోడ్డు, వై. జంక్షన్ మీదుగా సాగింది. కరస్పాండెంట్ గోళ్ళ సుబ్బరత్నం, ప్రిన్సిపాల్ కె.రాము పాల్గొన్నారు.


జాతీయ జెండాతో పట్టణంలో ర్యాలీ

హైకోర్టులో ఉద్యోగం పేరుతో మోసం

- స్పందనలో ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితుడు


ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ మలికాగర్గ్

ఒంగోలు టౌన్: హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి గుంటూరుకు చెందిన దుర్గా కన్సల్టెన్సీ నిర్వాహకులు తన వద్ద నుంచి రూ.3 లక్షలు తీసుకొని మోసం చేశారని కనిగిరి పట్టణానికి చెందిన ఏ.బాలాజీ ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఎస్పీ మలికాగర్గ్‌ను కలిసి తనకు ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చి మోసం చేశారని వాపోయారు. అలాగే పల్నాడు జిల్లాకు చెందిన ఒక రైతు ఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. తాను పండించిన మిర్చి పంటను రూ.20 లక్షలకు కొనుగోలు చేసిన ఒంగోలు చెందిన పి.లక్ష్మీనారాయణ కేవలం రూ.13 లక్షలు మాత్రమే ఇచ్చాడని, మిగతా డబ్బులు ఇవ్వకుండా తిప్పుకుంటున్నాడని ఫిర్యాదు లో పేర్కొన్నారు. డబ్బులు అడుగుతుంటే బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. స్పందనకు మొత్తం 81 ఫిర్యాదులు వచ్చాయి. నేరుగా ఫిర్యాదుదారులతో మాట్లాడిన ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి బాధితులకు న్యాయం చేకూర్చాల్సిందిగా ఆదేశించారు. స్పందన ఫిర్యాదులకు అధికా ప్రాధన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ట్రైనీ ఐపీఎస్ అంకితా సురాన, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఎస్పీ (క్రైం) శ్రీధర్‌రావు, డీఎస్‌బీ డీఎస్పీ బి.మరియదాసు, ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామి రెడ్డి, ట్రాఫిక్ డీఎస్పీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

15వ వార్డు ఏకగ్రీవం


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నూతన సర్పంచ్

కొమరోలు: గ్రాపంచాయతీ పరిధిలోని 15వ వార్డు ఎన్నిక ఏకగ్రీవమైనట్లుగా ఎన్నికల అధికారి కె.నిర్మల్ కుమార్ సోమవారం తెలిపారు. గోపాలునిపల్లె గ్రామానికి చెందిన చల్లగొలుసుల శారద నామినేషన్ వేశారు. ఆమెకు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

కురిచేడు: మండలంలోని పడమర వీరాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని 2 వ వార్డు మెంబరు ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసింది. ఒకే ఒక నామినేషన్ రావటంతో ఎన్నికల అధికారి ఆర్‌వీఎస్ ప్రసాద రావు, నామినేషన్ వేసిన గణపర్తి అక్కమ్మను ఎన్నుకున్నారు.

రెండు వార్డులు ఏకగ్రీవం

ముండ్లమూరు: మండలంలోని భీమవరం, ముండ్లమూరు పంచాయతీలో ఖాళీగా ఉన్న రెండు వార్డుల్లో ఏకగ్రీవం అయ్యాయని ఆయా పంచాయతీల ఎన్నికల అధికారులు ఎం. వెంకటేశ్వర్లు, కె. వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. పసుపుగల్లులో వార్డుకు నలుగురు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి ఫరూక్ తెలిపారు.

కొండాయపాలెంలో నామినేషన్ ఉపసంహరణ

పొదిలి రూరల్: కొండాయపాలెం పంచాయతీలోని 3వ వార్డుకు దాఖలైన మూడు నామినేషన్లలో సోమవారం ఒక నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పిల్లి రమణారెడ్డి తెలిపారు. 11న జరిగిన స్క్రూటినీలో ముగ్గురు నామినేషన్లు చెల్లుబాటయ్యాయి. 14న విత్‌డ్రాలు సమయంలో గొట్టిముక్కల కనకమ్మ తమ నామినేషను ఉపసంహరించుకున్నాని చెప్పారు. జనుమాల రాధకు ప్రెషర్ కుక్కర్, జొన్నలగడ్డ నాగమ్మకు గొను గుర్తులు కేటాయించామన్నారు.

అర్ధవీడు (కంభం): మండలంలోని దొనకొండ గ్రామ సర్పంచ్‌గా శిరివెళ్ళ ఎస్తేరు రాణి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు దాఖలు చేసిన ముగ్గురు సోమవారం ఉపసంహరించుకోగా ఆమెను అధికారులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే అన్నావెంకటరాంబాబు వద్దకు ఆమె వెళ్లి పూలమాలలు, శాలువాతో సత్కరించి కృతజ్ఞలు తెలిపారు. ఎంపీపీ వెంకట్రావు, మాజీ ఎంపీపీ రవికుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన యోగ శిక్షణ తరగతులు

గిద్దలూరు రూరల్: యోగాసనాలు వేయడం ద్వారా మనసు విశ్రాంతి పొందుతుందని మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన యోగా శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. గురువు పాలగుల్ల పురుషోత్తం రెడ్డి, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా గురువు బీయస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ఆసనాలు వేయడం ఒక్కటే కాదని మనసును సైతం లగ్నం చేసి యోగాలో పాల్గొనాలన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు

కంభం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హత ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు గడప వద్దకే చేరుతున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నావెంకటరాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని జంగంగుంట్ల గ్రామ సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే పర్యటించారు. గడప గడపకు వెళ్ళిన ఎమ్మెల్యే స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ప్రజలు చెప్పే సమస్యలను గ్రీవెన్స్‌లో నమోదు చేసుకొని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హతే కొలమానంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరుగుతుంటే ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతూ ఆదరించడమే అందుకు నిదర్శనమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంకా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారున్నారా, క్షేత్ర స్థాయిలో ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటిని పరిష్కరించేకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సర్పంచ్ సుజాత, జెడ్పీటీసీ సభ్యురాల కొత్తపల్లి జ్యోతి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, మాజీ ఎంఎంసీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఎంపీటీసీలు పాలగిరి శ్రీదేవి, ఆనంద్, నాయకులు కొత్తపల్లి శ్రీను, పాలగిరి శరభారెడ్డి, హుస్సేన్ బాష, కటికల భాస్కర్, వరికుంట్ల పెద్దకోటేశ్వరరావు పాల్గొన్నారు.



జంగంగుంట్లలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విద్యార్థుల శాతం పెంచాలి

కురిచేడు: మండలంలోని పడమర కాశీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపీడీఓ వసంతరావు నాయక్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ యం. నాగప్రసాదు, ఎస్.బి.ఎం ఎంఆర్పీ మంగరాజు, సర్పంచ్ ఎస్. రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

మార్కాపురం: పశ్చిమ ప్రకాశంలో నాటుసారా, గంజాయి లేకుండా సెబ్ అధికారులు చూడాలని మార్కాపురం డివిజన్ సెబ్ ఏఈఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. దేవదత్తు అన్నారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన శ్రీనివాసనాయుడు చిత్తూరు ఎక్సైజ్ ఏఈఎస్‌గా బదిలీకాగా ఆయన స్థానంలో అమలాపురం నుంచి దేవదత్తును నియమించారు. సోమవారం మార్కాపురం, కంభం, కనిగిరి, వైపాలెం, గిద్దలూరు సెబ్ సీఐలు, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను డిస్పోజ్ చేయాలన్నారు. నాటుసారా తాగడంవలన వచ్చే అనర్థాలు వివరించాలని, అక్రమ ఇసుక రవాణా, పేకాటను అరికట్టాలని సూచించారు. సెబ్ సీఐలు రాగమయి, అబ్దుల్ జలీల్, అరుణకుమారి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.



సీఐలతో సమీక్ష నిర్వహిస్తున్న ఏఈఎస్ దేవదత్తు

బీసీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి

మార్కాపురం: డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేథుమాధవన్‌కు వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది పిన్నిక లక్ష్మీప్రసాద్‌యాదవ్ వినతిపత్రం ఇచ్చారు. మార్కాపురం పట్టణంలో సుమారు 730 మంది బీసీ విద్యార్థినులు చదువుతున్నారని, హాస్టల్ లేని కారణంగా ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పురుషోత్తమ్, చెంచయ్య, శ్రీనివాస్, బీబీ నాయక్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.